# పేదవారి ఆత్మగౌరవ ప్రతిక సొంత ఇల్లు

**రాష్ట్ర అటవీ పర్యావరణ దేవదాయ శాఖ మంత్రి కొండ సురేఖ**

**వరంగల్ తూర్పు లబ్ది దారులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు పత్రాలు అందజేత..**



వరంగల్ ( వాయిస్ టుడే ) జూన్ 16 : నగర మేయర్ గుండు సుధారాణి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద, బల్దియా కమిషనర్ చాహత్ బాజ్పాయ్ , మాజీ ఎమ్మెల్సీ కొండ మురళీధర్ రావులతో కలిసి మంత్రి కొండా సురేఖ,సోమవారం ఓ సిటీ క్యాంప్ కార్యాలయం వద్ద నిర్వహించిన కార్యక్రమం లో లబ్ధిదారులకు అందజేశారు పేదవారి ఆత్మగౌరవ ప్రతిక సొంత ఇల్లు అని, వారి కలలను సాకారం చేయడానికి ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతున్నదని రాష్ట్ర అటవీ పర్యావరణ దేవదాయ శాఖ మంత్రి కొండ సురేఖ అన్నారు. సోమవారం వరంగల్ నగరంలోని ఓ సిటీ లోని మంత్రి క్యాంప్ కార్యాలయ ఆవరణలో వరంగల్ తూర్పు నియోజకవర్గం లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు ఉత్తర్వుల జారీ చేసే కార్యక్రమంలో మంత్రి కొండా సురేఖ ముఖ్య అతిథిగా హాజరై నగర మేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, బల్దియా కమిషనర్ చాహత్ బాజ్పాయ్ , మాజీ ఎమ్మెల్సీ కొండ మురళీధర్ రావులతో కలిసి లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు పత్రాలను అందజేశారు.

ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ లో అందిస్తామని పేదవారికి అందజేయలేదని, ఇందిరమ్మ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సంక్షేమ ఫలాలను అమలు చేస్తున్నామన్నారు. ప్రతి నిరుపేద బిడ్డకు ఇందిరమ్మ ఇళ్లను నిర్మించి ఇవ్వాలని లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నియోజకవర్గంలో 3500 ఇండ్లు మంజూరు చేస్తూ, ప్రతి నిరుపేద కుటుంబానికి 5 లక్షల రూపాయలతో ఇండ్లను నిర్మించుకోవడానికి అవకాశం కల్పించిందన్నారు. గత ఎన్నికలకు ముందు ప్రజా ప్రభుత్వం ఇచ్చిన హామీలతో పాటు నూతన హామీలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. పేదవారి ఆశయాన్ని నెరవేర్చడం కోసం రాష్ట్రంలో కోట్ల రూపాయలు వెచ్చించి 20 లక్షల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను చేపట్టడం జరుగుతున్నదని తెలిపారు. ఎన్నికల ముందు నియోజకవర్గ అభివృద్ధికి కోసం ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా నెరవేరుస్తామని తెలిపారు.

వరంగల్ తూర్పు నియోజక వర్గానికి 3500 ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాగా అందులో 1659 ఇందిరమ్మ ఇళ్ల ఉత్తర్వుల పత్రాలను లబ్ధిదారులకు ఈరోజు అందజేయడం జరిగిందన్నారు. మిగిలిన అర్హులైన లబ్ధిదారులకు వెరిఫికేషన్ పూర్తయిన వెంటనే మంజూరు పత్రాలు అందజేయడం జరుగుతుందన్నారు.

అత్యంత నిరుపేద అర్హులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరయ్యేలా ప్రభుత్వం పారదర్శకంగా పోర్టల్ ద్వారా మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. మంజూరి పత్రాలు స్వీకరించిన లబ్ధిదారులు త్వరగా ఇళ్ళను నిర్మించుకొని గృహ ప్రవేశానికి తనను ఆహ్వానించాలని మంత్రి కోరారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయలకే సబ్సిడీపై గ్యాస్ సిలిండర్, 200 యూనిట్స్ వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు. అన్ని రంగాల్లో వరంగల్ తూర్పు నియోజకవర్గం ముందుకెళ్తున్నామని, పేదల సమస్యలు మానవత దృక్పథంతో అధికారులు పరిశీలించి త్వరితంగా పరిష్కరించాలన్నారు . నగరంలో స్లమ్ ప్రాంతాల్లో గుడిసెలు నివసిస్తున్న వారికి పట్టాలు ఇవ్వాలని ఇంచార్జ్ మంత్రిని కోరగా, లేఅవుట్ ప్రతిపాదన సిద్ధం చేయాలని కలెక్టర్లకు ఆదేశించారని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు. నగర మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ ఇళ్ల నిర్మాణ కలలను సాకారం చేసి ఇందిరమ్మ రాజ్యాన్ని తేవాలని ముఖ్యమంత్రి ఆకాంక్షా అని అన్నారు. నిరుపేదలు గుడిసెలలో, అద్దెకు ఉంటూ సుదీర్ఘ కాలంగా ఇండ్ల నిర్మాణాలకు వేచి చూస్తున్నారని, వారి కలలను రాష్ట్ర ప్రభుత్వం నిజం చేస్తున్నదని అన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన మాటకు కట్టుబడి మహిళల కోసం అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు తీసుకువచ్చారని చెప్పారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరు కార్యక్రమం నిరంతరమని, ఇల్లు రాని నిరుపేదలు నిరుత్సాహపడవలసిన అవసరం లేదని, అర్హులైన ప్రతినిరుపేదకు తప్పనిసరిగా ఇల్లు మంజూరు చేస్తామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో అభివృద్ధి సంక్షేమాన్ని జోడు గుర్రాల ముందుకు తీసుకెళుతున్నారని తెలిపారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ అర్హులైన లబ్ధిదారులకు పారదర్శకంగా ఇల్లు మంజూరు చేస్తామని, పథకం అమలులో ఎటువంటి అవినీతికి తావు లేకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటున్నదని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలను పాటిస్తూ ఇల్లు నిర్మించుకోవాలని, విడతల వారీగా మూడు విడతల్లో లబ్ధిదారుని ఖాతాలో నేరుగా 5 లక్షల రూపాయలు జమ అవుతాయని తెలిపారు. నిర్మాణానికి అవసరమైన ఇసుకను ప్రభుత్వం ఉచితంగా అందజేస్తుందన్నారు. లబ్ధిదారుల కేవలం రవాణా చార్జీలు మాత్రమే భరించాల్సి ఉంటుందన్నారు. ఇది నిర్మాణ వ్యయాన్ని గణనీయంగా తగ్గిస్తూ ఉందని, తద్వారా ఆర్థిక భారం తగ్గుతుందన్నారు.

ఇంచార్జ్ మంత్రి, మంత్రి కొండా సురేఖ ఆదేశాల మేరకు వరంగల్ నగరంలో స్లం ఏరియాస్ లో ఉన్న గుడిసె వాసులకు ఇండ్ల పట్టాల మంజూరు నేపథ్యంలో లేఅవుట్ చేసే దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం సూచించిన నిబంధనలను పాటిస్తూ లబ్ధిదారులు త్వరగా గృహాలను నిర్మించుకోవాలని సూచించారు. మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు మాట్లాడుతూ వరంగల్ తూర్పు నియోజకవర్గంలో ప్రతి పేదవానికి ఇల్లు మంజూరయ్యేలా కృషి చేస్తామన్నారు. వరంగల్ పట్టణంలో లెనిన్ నగర్, బి ఆర్ నగర్ తదితర స్లమ్ ఏరియాలలో గుడిసెలలో నివసిస్తున్న పేదవారికి పట్టాలు అందించే దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పేయి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల మంజూరు ఉత్తర్వులు స్వీకరించిన లబ్ధిదారులు వచ్చే పది రోజుల్లోగా ఇండ్ల నిర్మాణాలకు గ్రౌండింగ్ చేయాలన్నారు. లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ కోరారు. ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ సంధ్యా రాణి కార్పొరేటర్లు వస్కుల బాబు సోమిశెట్టి ప్రవీణ్ పల్లం పద్మ ముష్కమల్ల అరుణ చింతాకుల అనిల్ కుమార్ భోగి సువర్ణ పోశాల పద్మ కావేటి కవిత బైరబోయిన ఉమా దామోదర్ యాదవ్ గుండు చందన పూర్ణ చందర్ ఓని స్వర్ణ లత పూర్కాన్ బాల్నే సురేష్ బస్వరాజు కుమార స్వామి సురేష్ జోషి ఇందిరమ్మ ఇళ్ల జిల్లా నోడల్ అధికారి రామి రెడ్డి, పిడి హౌజింగ్ గణపతి, డిప్యూటీ కమిషనర్ ప్రసన్న రాణి ఆర్ డి ఓ సత్య పాల్ రెడ్డి పాల్గొన్నారు.

---

## స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించాలి

**మాజీ ఎంపీ డా. బూర నర్సయ్య గౌడ్**



హైదరాబాద్: ప్రజాస్వామ్యంలో ఎన్నికలు కీలకం. అవి అసెంబ్లీ అయినా కావొచ్చు, పార్లమెంట్ అయినా కావొచ్చు, స్థానిక సంస్థలైన సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ, మున్సిపాలిటీ ఎన్నికలైనా కావొచ్చు. ప్రతి స్థాయిలో ఈ ఎన్నికలు సమయానికి అనుగుణంగా జరగాలని భువనగిరి మాజీ ఎంపి డా బూర నర్సయ్య గౌడ్ అన్నారు.

కాని..తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దాదాపు 18 నెలలు గడిచినా, ఇప్పటికీ స్థానిక సంస్థల ఎన్నికలపై స్పష్టత లేదు. రాష్ట్రంలో 12,769 మంది సర్పంచుల పదవీకాలం 2024 జనవరి 31న ముగిసింది. రాష్ట్రవ్యాప్తంగా 5,717 మంది ఎంపీటీసీల పదవీకాలం 2024 మే నెలలో ముగిసింది. ఇప్పటికీ ఈ స్థానాల్లో ఎన్నికలు జరగలేదు.

538 మంది జెడ్పీటీసీలు, ఎంపీపీలు, జెడ్పీ చైర్ పర్సన్ల పదవీకాలం కూడా పూర్తయ్యి సంవత్సరం దాటిపోయింది. రాష్ట్రంలోని 130 మున్సిపాలిటీలలో 128 మున్సిపాలిటీల పదవీకాలం పూర్తై ఆరు నెలలు గడిచింది. అయినా ఇప్పటికీ ఎన్నికల ప్రక్రియ ప్రారంభం కాలేదు. ఈరోజు స్థానిక సంస్థల ఎన్నికలు అనేవి భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 243–%ూ, 243–ఖ, 243గ్గూ% పరిధిలో ఉన్నాయి. ఈ ఎన్నికల నిర్వహణ పూర్తి స్థాయిలో రాష్ట్ర ప్రభుత్వ బాధ్యత మరియు స్టేట్ ఎలక్షన్ కమిషన్ అధీనంలో ఉంటుంది. కేంద్ర ప్రభుత్వానికి స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణతో సంబంధం లేదు. ఇది పూర్తిగా రాష్ట్ర పరిధిలో ఉన్న అంశం. ప్రస్తుతం స్థానిక సంస్థల ఎన్నికలు లేట్ కావడం వల్ల తెలంగాణ రాష్ట్రానికి తీవ్ర నష్టం జరుగుతోందని అన్నారు.

రాష్ట్రంలోని గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలు వంటి లోకల్ బాడీలకు అభివృద్ధి నిధులు ప్రధానంగా కేంద్ర ఫైనాన్స్ కమిషన్ ద్వారా వస్తాయి. ప్రస్తుతం 15వ ఆర్థిక సంఘం ద్వారా రాష్ట్రానికి రావలసిన రూ. 1514 కోట్లు నిధులు ఎన్నికలు జరగకపోవడం వల్ల నిలిచిపోయాయి. రాష్ట్ర ప్రజలు ఈ నష్టాన్ని భరించాల్సి వస్తోంది. అంతేకాక, గతంలో 14వ ఆర్థిక సంఘం కింద రావలసిన రూ. 800 కోట్ల బకాయిలు కూడా పెండింగ్లో ఉన్నాయి. ఇవి కూడా ఎన్నికల నిర్వహణ లేకపోవడం వల్ల విడుదల కాలేదు. ఇది రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాన్ని స్పష్టంగా సూచిస్తోందని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం మేల్కొని, వెంటనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని బిజెపి డిమాండ్ చేస్తోంది. ఎన్నికల్లో రిజర్వేషన్ నిష్పత్తి నిర్ణయించే అధికారం కూడా రాష్ట్ర ప్రభుత్వానిదే. స్టేట్ ఎలక్షన్ కమిషన్ ఆ ప్రక్రియను అమలు చేస్తుంది. రాజ్యాంగం ప్రకారం రిజర్వేషన్లు ఎలా ఉండాలన్న దానిపై తుది నిర్ణయం తీసుకునే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి ఉంది. కానీ ప్రభుత్వం దీనిపై స్పష్టత ఇవ్వడంలో విఫలమవుతోంది.

అసెంబ్లీ ఎన్నికల ముందు రాహుల్ గాంధీ గొప్పగా మాటలు చెప్పారు. బీసీలకు 42% రిజర్వేషన్ కల్పిస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేసారు. కానీ ఆ హామీలు ఎటూ తీరకపోవడం, ఎన్నికలు జరగకపోవడం వల్ల అభివృద్ధి నిధులు నిలిచిపోవడం.. ఇవన్నీ కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యాలను చూపిస్తున్నాయి. అందువల్ల తక్షణమే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి, రాష్ట్రం నష్టపోకుండా చూడాలని అన్నారు. ఆర్టికల్ 243 (%ఖ), 243 గ్గ(), 243 (ూ%) ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడం రాష్ట్ర ప్రభుత్వానికి, రాష్ట్ర ఎన్నికల సంఘానికి హక్కు, బాధ్యత. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వానికి ఎటువంటి పాత్ర లేదు. గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలు వంటి స్థానిక సంస్థల అభివృద్ధికి కేంద్రం నిధులు కేటాయిస్తే, రాష్ట్రంలో ఎన్నికలు జరగకపోవడం వల్ల ఆ నిధులు పూర్తిగా వినియోగం కావడం లేదు. రాజ్యాంగం ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు ఎంత ఉండాలో నిర్ణయించే హక్కు రాష్ట్ర ప్రభుత్వానిదే. అయితే ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ప్రకారం బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించాలన్నది ఇంకా అమలు రూపం దాల్చలేదు.

బీసీలకు రిజర్వేషన్ పెంచాలంటే 'ట్రిపుల్ టెస్ట్' ప్రకారం ు (1) కులగణన, (2) బీసీ కమిషన్, (3) డెడికేటెడ్ కమిటీ ఏర్పాటు చేయాలని సుప్రీం కోర్టు స్పష్టంగా పేర్కొంది. రాష్ట్ర ప్రభుత్వం కేవలంప్రకటనలు చేసి, పబ్లిక్కు వివరాలు మాత్రం వెల్లడించలేదని అన్నారు. ఈ పరిస్థితుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంపై నెపం నెట్టాలని చూడటం తప్పుదారి పట్టించే చర్య అని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్రంలో బీసీ కులాల గణాంకాలను ప్రచురించాలని, రిజర్వేషన్లను అమలు చేసి ఎన్నికలు తక్షణమే నిర్వహించాలని బిజెపి డిమాండ్ చేస్తోంది. ఈ పరిస్థితుల్లో, ప్రతి రోజూ ఒక మంత్రి "ఇప్పుడు జరుగుతాయి", "తొందర్లో ఉంటాయి", "సంక్రాంతికి జరుగుతాయి" వంటి ప్రకటనలతో ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారని ఆరోపించారు.

---



## జర్నలిస్ట్ పిల్లలకు ఫీజు రాయితీ కల్పించాలి

**డీఈఓ కు వినతిపత్రం అందజేసిన టీఎస్ జేయూ**

వరంగల్ ఉమ్మడి జిల్లా ( వాయిస్ టుడే )జూన్ 16: జనగామ జిల్లాలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్ట్ పిల్లలకు ప్రైవేట్ స్కూళ్లలో 50 శాతం ఫీజు రాయితీ కల్పించాలని టీఎస్ జేయూ జిల్లా అధ్యక్షుడు ఉప్పలంచి నరేందర్ కోరారు. ఈ మేరకు టీ ఎస్ జే యు జిల్లా శాఖ ఆధ్వర్యంలో సోమవారం డీఈఓ భోజయ్యను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయనతో మాట్లాడుతూ జిల్లాలో పని చేస్తున్న జర్నలిస్టులు చాలా వరకు పేద, మధ్య తరగతికి చెందిన వారే ఉన్నారని వివరించారు. వారి పిల్లల చదువుల కోసం ప్రైవేటు స్కూళ్లలో ఫీజు రాయితీ కల్పించాలని కోరారు. సమస్య పై డీఈఓ సానుకూలంగా స్పందించి ఇందుకు సంబంధించిన ఉత్తర్వులను త్వరగా అందజేస్తానని హామీ ఇచ్చారు.

---

## బీసీ రిజర్వేషన్లు పెంచిన తరువాతే స్థానిక సంస్థల ఎన్నికలు జరపాలి

హైదరాబాద్ : తెలంగాణ జాగృతిలో విద్యార్థి నాయకులు పెద్ద ఎత్తున చేరారు. వారికి ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కండువా కప్పి తెలంగాణ జాగృతిలోకి ఆహ్వానించారు. ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ సామాజిక తెలంగాణ సాధనకు విద్యార్థి లోకం కదిలిరావాలి. తెలంగాణ ఉద్యమంలో విద్యార్థులు ముందు వరుసలో ఉండి కొట్లాడారు. తెలంగాణ ఉద్యమంలో విద్యార్థులు కీలక పాత్ర పోషించారు. అదే స్ఫూర్తితో సామాజిక తెలంగాణ సాధన ఉద్యమంలో విద్యార్థులు ముందు వరుసలో ఉండాలి. సామాజిక తెలంగాణను సాధించడానికి విద్యార్థులు నడుం బిగించాలని అన్నారు. బీసీ బిల్లులు కేంద్రం వద్ద పెండింగ్ లో ఉండగానే స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించాలన్న ఆలోచన సరికాదు. బీసీలకు 42 రిజర్వేషన్లకు ఇవ్వకుండా ఎన్నికలు నిర్వహిస్తే చూస్తూ ఊరుకోబోము. 42 శాతం రిజర్వేషన్లు కల్పించిన తర్వాతే ఎన్నికలు నిర్వహించాలి. కర్నాటకలో కులగణన ఎలా చేయాలో అక్కడి సీఎం సిద్దరామయ్యకు నేర్పించానని సీఎం రేవంత్ రెడ్డి చెప్పుకుంటున్నారు. సీఎం ఈ ప్రకటన చేసిన గంట సేపటికే కాంగ్రెస్ అధికారికంగా ఒక ఫోటో విడుదల చేసింది . ఆ ఫోటోలో రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే, సిద్దరామయ్య, డీకే శివకుమార్ ఉన్నారు కానీ రేవంత్ రెడ్డి మాత్రం లేరని అన్నారు. దీన్ని బట్టే రేవంత్ రెడ్డి ఎన్ని అబద్దాలు ఆడుతున్నారో అర్థమవుతోంది. రాహుల్ గాంధీ దర్శనం లేక సీఎం రేవంత్ రెడ్డి విలవిలలాడుతున్నారు. దర్శనాల సంగతి పక్కనబెట్టి ప్రజా సమస్యలపై సీఎం దృష్టిపెట్టాలని అన్నారు.

---

# ఇందిరమ్మ రాజ్యంలోనే పేద ప్రజల స్వంత ఇంటి కల సాకారం

**వర్ధన్నపేట నియోజకవర్గంలో 175కోట్లతో 3వేల 500ఇండ్లు..**

**డబ్బులు తీసుకున్న వాళ్ళను జైలుకు పంపిస్తా.. అవినీతికి ఆస్కారం లేదు..**

**సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం అద్భుతంగా కొనసాగిస్తుంది**

**వర్ధన్నపేట ఎమ్మెల్యే కే.ఆర్ నాగరాజు**



హనుమకొండ జిల్లా, వాయిస్ టుడే: ఇందిరమ్మ రాజ్యంలోనే పేద ప్రజల స్వంత ఇంటి కల సాకారం అవుతుందని వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. సోమవారం హసన్పర్తి మండల పరిధి లోని మడిపల్లి, అనంతసాగర్, జయగిరి, సీతంపేట, సీతానాగారం, నాగారం, సుధనపల్లి, కొత్తపల్లి, మల్లారెడ్డిపల్లె, హరిచంద్రనాయక్ తండా, బైరానపల్లి గ్రామాల లోని ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల భూమిపూజ ముగ్గుపోసే కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని లబ్ధిదారులకు బట్టలు పెట్టి ఆశీర్వదించి నిర్ణీత కాల వ్యవధిలో ఇంటి నిర్మాణం పూర్తి చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ పేదవాడి సొంత ఇంటి కల నెరవేర్చడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా 22వేల 500కోట్లతో 4లక్షల 50వెల ఇళ్ల నిర్మాణం చేపట్టిందని తెలిపారు. అందులో భాగంగా వర్ధన్నపేట నియోజకవర్గంలో 175కోట్లతో 3వేల 500ఇల్లు నిర్మించబోతున్నట్లు వెల్లడించారు. ఇందులో ఒక్కో ఇంటికి 5లక్షల చొప్పున నాలుగు విడతలలో నేరుగా లబ్ధిదారు ఖాతాలలో జమ చేయనున్నట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక రాజకీయాలకు అతీతంగా, అత్యంత పారదర్శకంగా జరిగిందని అన్నారు. అధికారులు గ్రామాలలో లబ్ధిదారులను, గ్రామస్తులను వెంట పెట్టుకొని ఒకటికి రెండుసార్లు సర్వే చేసి ఎంపిక చేశారాని అన్నారు. నియోజకవర్గంలో మొత్తం 18వేల దరఖాస్తులు వస్తే 12వేల పైగా మందిని అర్హులుగా గుర్తించారని తెలిపారు. అయితే అందరికీ ఒకేసారి ఇల్లు రావని.. మొదటి విడతలో రాని వాళ్లకు రెండవ విడతలో అవకాశం వస్తుందని వివరించారు. ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అధైర్యపడవద్దని అర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్లు ఇచ్చే బాధ్యత నాదని హామీ ఇచ్చారు.

ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారలు ఎవరికి ఒక నయా పైసా ఇవ్వదు అని.. ఇచ్చినట్లు తెలిస్తే ఇల్లు రద్దు చేసి డబ్బులు తీసుకున్న వాళ్ళను జైలుకు పంపిస్తానని, అవినీతికి ఆస్కారం లేకుండా ప్రభుత్వ సంక్షేమ పథకాలను పేద ప్రజలకు అందించడమే తన లక్ష్యం అని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ల పేరుతో ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. కాంగ్రెస్ పపాలనలో ఇప్పుడు ఎక్కడ అవినీతికి ఆస్కారం లేకుండా ఒక్క రూపాయి ఖర్చు లేకుండా నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. ఒక్క రూపాయి ఖర్చు లేకుండా ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందించాలనే సంకల్పంతో పని చేస్తున్నని అన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా ఒక్క తెలంగాణ రాష్ట్రంలోనే తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి ఉచితంగా సన్న బియ్యం అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. దేశంలో ఏక కాకంలో 21 వేల కోట్లు రుణమాఫీ చేసిన ఘనత తమ ప్రజా ప్రభుత్వానికే దక్కుతుందని స్పష్టం చేశారు. సన్నాలు పండిస్తున్న రైతులను ప్రోత్సహిస్తూ క్వింటాకు 500 బోనస్, రైతు భరోసా, మహిళల కోసం ఉచిత బస్సు సౌకర్యం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి అనేక సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం అద్భుతంగా కొనసాగిస్తుందని తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వంపై 8లక్షల కోట్ల అప్పు ఉన్నా వాటికీ మిత్తిలు, వాయిదాలు చెల్లిస్తూ, ఇటు సంక్షేమ పథకాలను అటు అభివృద్ధి పనులను కొనసాగిస్తోందని దీనిని ప్రజలు అర్థం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూర్ మార్కెట్ కమిటీ ఏఎంసీ వైస్ చైర్మన్ తంగెళ్ళపల్లి తిరుపతి హసన్పర్తి మండల పార్టీ అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, పాక్స్ చైర్మన్ బిల్లా ఉదయ్ కుమార్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు మాట్ల విష్ణు యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల లక్ష్మరెడ్డి, మండల మహిళ అధ్యక్షురాలు జోరిక పూలక్క, బత్తుల స్వాతి, యూత్ కాంగ్రెస్ నాయకులు గొర్రె దేవేందర్, జట్టీ యుగేందర్, సౌరం చరణ్, నితిన్ రెడ్డి, పలు గ్రామాల గ్రామ పార్టీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు కార్యకర్తలు వివిధ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, మహిళలు మరియు అధికారులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.